క్లుప్తంగా

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కేయూ క్యాంపస్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 9న కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని పరిపాలన భవనంలోని సెనెట్ హాల్‌లో ఉదయం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, విశిష్ట అతిథులుగా ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భిక్షపతిరావు, వరంగల్, హనుమకొండ డీఎంఅండ్‌హెచ్‌ఓలు సాంబశివరావు, అప్పయ్య, కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సారయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన



మడికొండ: రాంపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం గణపతి పూజతో ప్రారంభమైంది. గ్రామ పురోహితులు జాగర్లపూడి వెంకటరమణ శాస్త్రి, దేశగురువు సర్వేపల్లి విజయభాస్కర్‌రెడ్డి, దాసరి ధనుంజయరెడ్డి మంత్రోత్సరణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, అఖండ కలశారాదన, అఖండ దీపారాధన వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తుహోమం, అవాహిత స్థాపిత దేవతా హోమం, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు



ఖిలా వరంగల్: కరీమాబాద్ రోడ్డుపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9, 10, 11వ తేదీల్లో జరగనున్న మైసమ్మ తల్లి, పోతలింగన్న స్వామి విగ్రహాలు, శిఖర కళ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గణపతి హోమానికి ప్రత్యేక మండపం సిద్ధం చేశారు. కార్యక్రమంలో వొగిలిశెట్టి అనిల్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, గోనెల రాంప్రసాద్, కొమ్మిని రాజేందర్, కోదాటి శ్యాంసుందర్, కోరె కృష్ణ, మెడిది మధుసూదన్, శివమూర్తి, సంజీవ్, రాములు, బాబు, ప్రవీణ్, సంతోష్‌కుమార్, వేముల రాధాకృష్ణ, గడ్డం రమేష్, మాటేటి నరేందర్, వెంకటస్వామి, సంపత్, కొమ్మిని సురేష్, వంగరి సురేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

హన్మకొండ కల్చరల్: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ మంత్రి ప్రగడ హనుమంతరావును హనుమకొండలోని హరితా కాకతీయ హోటల్‌లో తెలంగాణ అర్చక సమాఖ్య జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నకర్, దేవాదాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

డీటీఓ డీడీకి పెన్షనర్ల శుభాకాంక్షలు



హన్మకొండ అర్బన్: హనుమకొండ జిల్లా ట్రెజరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌కుమార్‌ను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం, జిల్లా గౌరవ సలహాదారు ఎస్.రామనర్సింహాచార్యులు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, విద్యాదేవి, మేరి, కార్యదర్శులు సంపత్‌కుమార్, శంకర్‌రావు, శేఖర్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కారు బోల్తా



మడికొండ: ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన సంఘటన మడికొండ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎఫ్‌సీఐలో పని చేస్తున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ధర్మసాగర్ నుంచి కాజీపేట వైపునకు వస్తుండగా మడికొండ కపిల్ హోమ్ వద్ద బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. జేసీబీ సహాయంతో కారును పైకిలేపినట్లు స్థానికులు తెలిపారు.

మండల కేంద్రంలోని పోచమ్మ గుడి మార్గంలో నిలిచిన నీరు



తహసీల్దార్ కార్యాలయ సమీపంలో గుంతల్లో నిలిచిన నీరు



గణేశ్‌నగర్‌కు వెళ్లే దారిలో..



చిరు జల్లులకే చిత్తడి..

- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- బురదతో నడవలేని దుస్థితి
- సీసీరోడ్లు నిర్మించాలని స్థానికుల వేడుకోలు

కమలాపూర్ : మండలంలోని అంతర్గత రోడ్లు చిరు జల్లులు కురిస్తేనే చిత్తడిగా మారుతున్నాయి. బురద రోడ్లపై నడుస్తూ గ్రామస్తులు నరకయాతన అనుభవిస్తున్నారు. మండల కేంద్రంలో ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో సీసీరోడ్లు లేకపోవడంతో తేలికపాటి వర్షానికే కాలుతీసి కాలువేయలేని దుస్థితికి చేరుకున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బురదరోడ్లపై వెళ్తూ జారిపడి గాయాల పాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి పూర్తిస్థాయిలో సీసీరోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ నుంచి పోచమ్మ గుడి మీదుగా కళాశాలకు వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో తెలంగాణ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు పలువురు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 11వ వార్డులోని కొన్ని అంతర్గత రోడ్లు, తహసీల్దార్ కార్యాలయం నుంచి గణేశ్‌నగర్‌కు వెళ్లే రోడ్లు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ఆ రోడ్లపై నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది.



కమలాపూర్ 11వ వార్డులో బురదరోడ్డు

సీసీరోడ్డు నిర్మించాలి



జెడ్పీహెచ్ఎస్ నుంచి పోచమ్మ గుడి మీదుగా కాలేజీ వైపు వెళ్లే మట్టిరోడ్డు గుంతలు పడింది. వర్షం కురిస్తే గుంతల్లో నీరు నిలిచి బురదగా మారుతోంది. మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు చాలా మంది ఈ రోడ్డు వెంటే రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు, పాలకులు వెంటనే సీసీరోడ్డు నిర్మించాలి.

- వెంగళ కృష్ణ, స్థానికుడు

ఇబ్బందులు పడుతున్నాం



తేలికపాటి వర్షానికే తహసీల్దార్ కార్యాలయం నుంచి గణేశ్‌నగర్‌కు వెళ్లే రోడ్డు బురదతో నిండిపోతోంది. ఆ రోడ్డుపై వెళ్లేందుకు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే గుంతలు పూడ్చి బురదరోడ్డును బాగు చేయాలి. అధికారులు, పాలకులు అటువైపు నుంచే వెళ్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

- మౌటం మొగిలి, గణేశ్ నగర్

తాత్కాలిక మరమ్మతులు చేపడతాం



కమలాపూర్‌లో గుంతలు పడి బురదమయమైన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపడతాం. వీలైనంత త్వరగా మొరం, మట్టి పోసి గుంతలు పూడ్చివేయిస్తాం. సీసీరోడ్ల కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ప్రజలు ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలి.

- గుండె బాబు, ఎండీడీఓ

ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారమివ్వాలి

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. కమలాపూర్ మండలానికి మంజూరైన రూ.1,17,13,572 విలువైన 117 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులకు గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిసెంబర్ 9, 2023 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ కృష్ణప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ సత్యనారాయణరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు నవీన్‌కుమార్, లక్ష్మణ్‌రావు, రవీందర్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మూడు కొలువులు సాధించిన మౌనిక



కమలాపూర్: ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఈరోజుల్లో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడేనికి చెందిన మాసు మౌనిక ముచ్చటగా మూడు కొలువులు సాధించారు. మర్రిపల్లిగూడెంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసిన మౌనిక బాసరలో ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేసి, హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో పీజీ పూర్తి చేశారు. కులాంతర వివాహం చేసుకున్న మౌనిక భర్త కంకటి శివకుమార్‌గౌడ్ ప్రోద్బలంతో హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. టీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన కొలువుల్లో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగం సాధించారు. సుమారు రెండు నెలల క్రితం మౌనిక గ్రూప్–4, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. తనకిష్టమైన గెజిటెడ్ ఆఫీసర్ స్థాయి ఏఈఈ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని, తన భర్త శివకుమార్‌గౌడ్ ప్రోత్సాహంతోనే తానీ కొలువు సాధించగలిగానని, మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పరిసరాలను శుభ్రం చేసుకోవాలి

- ప్రభుత్వ ప్రత్యేక అధికారి హరిత

ధర్మసాగర్: గ్రామాల్లోని యువత, ప్రజలు ఇంటి పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి హరిత (ఐఏఎస్) సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కరుణాపురం, పెద్ద పెండ్యాల గ్రామాల్లో గురువారం జరిగిన కార్యక్రమాల్లో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా కరుణాపురంలో ఆరోగ్య శాఖ నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని సీజనల్‌గా వచ్చే వ్యాధుల గురించి సూచనలిచ్చారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పరిశీలించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రజలు పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల్ని పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విద్యాలత, డీఆర్డీఓ నాగ పద్మజ, డీపీఓ లక్ష్మి రమాకాంత్, డీఎంహెచ్ఓ లలితాదేవి, అడిషనల్ డీఎంహెచ్ఓ మదన్ మోహన్ రావు, ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎంపీఓ సయ్యద్ అప్జల్, డాక్టర్ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రత్యేక అధికారి హరిత

హన్మకొండ (పరకాల) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామపంచాయితీ సిబ్బందికి పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లక్కపేటలో ఎంపీడీఓ ఆంజనేయులు, డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది సందర్శించి పలు సూచనలు చేశారు. దోమల నివారణకు మురుగునీటిలో ఆయిల్‌బాల్స్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజ్‌కుమార్, పీహెచ్ఎన్ ఎలిజబెత్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పది రోజుల్లో పూర్తి చేయిస్తాం



నేరేడుపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలిస్తున్న బుచ్చిరెడ్డి

సాక్షి ఎఫెక్ట్

శాయంపేట: 'పాఠశాలలో వసతులు కల్పించాలి' శీర్షికన గురువారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే స్పందించారు. మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మాణ దశలో నిలిచిన టాయిలెట్స్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డి.. అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పది రోజుల్లో పనులు పూర్తి చేయిస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి, వలీహైదర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

టిప్పర్ పట్టివేత



ఐనవోలు : మండలంలోని పున్నేలు క్రాస్ సమీపంలో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్‌లో భాగంగా పున్నేలు క్రాస్ నుంచి పంథిని వైపు వెలుతున్న క్రమంలో రోడ్డుపై మట్టిలోడ్‌తో టిప్పర్ కనిపించిందన్నారు. తనిఖీ చేయగా డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లభించలేదని తెలిపారు. దీంతో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్, వాహన యజమానిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

నడికూడ : మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు నిల్వ ఉండంతో దోమలు వ్యాప్తి చెందాయని వాటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. పరిసరాల పరిశుభ్రత అంటూ అవగాహన సదస్సులకే అధికారులు పరిమితం అవుతున్నారని ఆరోపిస్తున్నారు. వెలమవాడతో పాటు వివిధ వీధుల్లో బురద కారణంగా దోమలు వ్యాప్తి చెందాయని అధికారులు స్పందించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన అన్నెబోయిన శ్రీనివాస్-రేణుక దంపతుల పెద్ద కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.8వేల ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయిని కుమారస్వామి, ప్రసాద్, కిరణ్, రఘుపతి, రవి, సదయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

మంటల్లో పడిన మహిళ

- ఫిట్స్ రావడంతో ప్రమాదం



వేలేరు : వంట చేస్తున్న మహిళకు ఫిట్స్ రావడంతో మంటల్లో పడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని లోక్యతండా శివారు మిరుపకుంటతండాకు చెందిన మురావత్ మానస గురువారం ఉదయం వంట చేస్తుంది. ఈ క్రమంలో ఆమెకు ఫిట్స్ వచ్చింది. ఉన్నపలంగా కట్టెల పొయ్యిలో పడటంతో చేతులు, మొఖానికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన పట్టుపక్కల వారు 108కి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది ఈఆర్‌సీపీ డాక్టర్ మనీశ్ సూచనల మేరకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు పైలెట్ రహీముద్దీన్, టెక్నీషియన్ లింగమూర్తి తెలిపారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

- 510 గ్రాముల గంజాయి, 75 గ్రాముల గంజాయి చాక్లెట్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న పోలీసులు

కమలాపూర్ : పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్‌లకు గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు తారసపడ్డారు. దీంతో అనుమానం వచ్చిన పోలీస్‌లు వారిని తనిఖీ చేయగా 510 గ్రాముల గంజాయి, 75 గ్రాముల గంజాయి చాక్లెట్లు లభించినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపల్లిగూడెంలో పోలీసు కానిస్టేబుళ్లు వెంకటరమణ, మోహన్, హోంగార్డు శ్రీధర్‌తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించినట్లు తెలిపారు. వారిద్దరిని అదుపులోకి తీసుకుని సోదా చేయగా వారి వద్ద 510 గ్రాముల ఎండు గంజాయితో పాటు సుమారు 75 గ్రాముల గంజాయి చాక్లెట్లు లభించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని వాద్దరిని పూర్తిస్థాయిలో విచారించగా నిందితులు బీహార్‌కు చెందిన కౌశల్ కేవాట్, ధనుంజయకుమార్ అని తేలిందని, వారిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. సామాన్యుల జీవితాలను నాశనం చేసే గంజాయిని విక్రయించినా, సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా గంజాయిని తరలిస్తున్నట్లు అనుమోస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఆత్మవిశ్వాసమే గెలుపునకు నాంది



మాట్లాడుతున్న ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు

ఆత్మకూరు : విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు రాజు, శ్రీధర్, హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో గల ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఒత్తిడి లేకుండా చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా జయించాలని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని ఛేదించడం సులభతరం అన్నారు. ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.

మొక్కలతోనే కాలుష్య నివారణ



శాయంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న డీసీపీ రవీందర్

- ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

శాయంపేట : మొక్కలతోనే కాలుష్యాన్ని నివారించవచ్చని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసిన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. రాబోవు తరానికి మొక్కలు అవసరమని, మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా ఎదగనివ్వాలని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు చాలా అవసరం అన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, శాయంపేట సీఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్‌కుమార్, పోలీస్ సిబ్బంది, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



దామెర : చిన్నారులతో మాట్లాడుతున్న సీడీపీఓ స్వాతి

దామెర : చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ స్వాతి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకొని పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రముఖ్యతను వివరించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వ్యాధుల నివారణకు కృషి చేయాలని కోరారు. ఆమె వెంట ఏసీడీపీఓ భాగ్యలక్ష్మి, టీచర్లు సదిరం కోమల, బిల్లా వనజ, పోతుల రజిత, మాదారపు రమ, సిబ్బంది, తల్లులు ఉన్నారు.



శాయంపేట : గర్భిణులకు సీమంతం చేస్తున్న సూపర్‌వైజర్ మంజుల

సామూహిక సీమంతాలు

శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, మానసిక ప్రశాంతత అవసరమన్నారు. అనంతరం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, శ్రీలత, పద్మజ, ఆయా సుజాత, తల్లులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

'తిరుమలలో రాయపర్తి భజన మండలి'

నడికూడ : మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన శ్రీ వేంకటేశ్వర భజన మండలి అధ్యక్షుడు చేరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానంలోని ధార్మిక, ఆధ్యాత్మిక అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలలో భజన చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. తిరుపతి, శ్రీధర్, అశోక్ పాల్గొన్నారు.



సంకీర్తనలో పాల్గొన్న భజన మండలి సభ్యులు